కర్నూలు | నంద్యాల
వార్త
15 మార్చి , 2024 శుక్రవారం పేజీలు 4

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**- జిల్లా టీడీపీ నేత డి. విష్ణువర్ధన్‌రెడ్డి**



**కోడుమూరు, మార్చి 14, ప్రభాతవార్త ః** వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించండి .. అభివృద్ధి చేసి చూపిస్తామని జిల్లా టీడీపీ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో శ్రీ లక్ష్మీమాధవస్వాముల దేవాలయంలో ప్రత్యేక పూజలు గావించారు. ఆయనతో పాటు కోడుమూరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరిలు ఉన్నారు. ముందుగా గ్రామంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచార రథంపై పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి ప్రజలతో మాట్లాడారు. గత ఐదేళ్ల వైకాపాతో పాలన అభివృద్ధికి పాతర వేశారన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్న వచ్చే ఎన్నికల్లో టీడీపీ పార్టీని భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ కోట్ల కవితమ్మ, గోరంట్ల టీడీపీ నాయకులు గ్రామ సర్పంచ్ సద్దల బాలక్రిష్ణ, సద్దల శ్రీనివాసులు, కున్నూరు మధు, గిడ్డయ్య, కోడుమూరు టీడీపీ నాయకులు, జిల్లా ఆర్యవైశ్యుల సంఘం ఉపాధ్యక్షుడు లింగం బాలక్రిష్ణయ్య, బోయ కౌలుట్ల, చిల్లబండ భాష, బడేసా గౌడ్, గోపాల్‌నాయుడు, రవీంద్రగౌడ్, బలరామ్, శ్రీనివాసుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రార్థనలు చేస్తున్న టీడీపీ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి

# రామిరెడ్డి అన్నకు ఓటు వేస్తేనే.. మీ జగన్ సీఎం అవుతాడు..!

బనగానపల్లె పట్టణంలో గురువారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ పర్యటన సభ విజయవంతం కావడంతో బనగానపల్లె వైసిపి శ్రేణుల్లో ఆనందోత్సవాలు వచ్చాయి. వేలాదిమంది వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున సభకు తరలి రావడంతో బనగానపల్లె పట్టణం జన సందోహంతో అంబరాన్నంటాయి.. బేతంచెర్ల రహదారిలోని ఆటోనగర్ వద్ద ఏర్పాటుచేసిన వెలిపాడ్ వద్దకు చేరుకున్న సీఎం అదే రోడ్డు మార్గం ద్వారా హై స్కూల్ గ్రౌండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ స్థలాన్ని చేరుకున్నారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు లబ్ధి పొందిన మహిళ ప్రసంగించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ఉద్దేశించి త్వరలో జరిగే ఎన్నికల్లో వైయస్సార్ ను ఎదుర్కోవడానికి ఎన్ని పార్టీలు కలిసి పోటీ చేసిన వాటన్నింటినీ ఎదుర్కోవడానికి ప్రజాబలం నా వెంటే ఉందని ఆయన చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గం కాటసాని రామిరెడ్డి ని వచ్చే ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపిస్తేనే తాను ముఖ్యమంత్రి అవుతానని చెప్పారు.

- భారీగా తరలివచ్చిన జనసందోహం ..
- సీఎం జగన్‌కు అడుగడుగునా నీరాజనం పలికిన మహిళలు
- రామిరెడ్డిని గెలిపించాలంటూ సిఎం జగన్ ప్రజలకు విజ్ఞప్తి
- చంద్రబాబు పేరు చెబితే ఒక పథకం కూడా గుర్తుకు రాదు
- మీకు మంచి జరిగితేనే మీ బిడ్డకు ఓటు వేయండి
- మాయల మాంత్రికుల పై ఓటు అనే దివ్యాస్త్రాన్ని ఉపయోగించండి
- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి







**నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుగా రూ.22కోట్లతో నిర్మించిన 100పడకల ఆసుపత్రిని ప్రారంభించి, అనంతరం సభాస్థలికి చేరుకున్నారు. ఈ సమయంలో వందలాది మంది మహిళలు ముఖ్యమంత్రి కాన్వాయ్‌కి గులాబీ పూలతో స్వాగతం పలుకుతూ అభివాదం చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు, చిన్నారులు, మహిళలు, సాధారణ ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. అనంతరం సభా వేదికపై నుండి ఈబీసీ నేస్తాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఓ వైపు కాటసాని రామిరెడ్డిని గెలిపించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూనే ప్రతిపక్ష టీడీపీ అభ్యర్థి పై నేరుగా ముఖ్యమంత్రి విమర్శలు చేయడం వైసీపీ శ్రేణుల ఆనందానికి అవధులులేకుండా పోయింది. టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి అత్యంత ధనికుడని, ఓటు కోసం ఎంతైనా డబ్బులు ఇస్తారని డబ్బు తీసుకున్నా ఓటు మాత్రం వైసీపీకే వేయాలంటూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేయడం గమనార్హం. బనగానపల్లె పట్టణంలో 3200మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి, ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు కోర్టుకు వెళ్లి అడ్డుకున్న విషయాన్ని సైతం ముఖ్యమంత్రి జగన్ నేరుగా ప్రజలకు వివరించారు. త్వరలోనే మళ్లీ వైసీపీ ప్రభుత్వం కొలువు తీరనుందని, బనగానపల్లె ఇంటి పట్టాల పంపిణీతో పాటు, నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని సిఎం జగన్ పెర్కొన్నారు.

• వివరాలు 2లో

## మహిళల అభ్యున్నతి కోసం కృషిచేస్తా : టీజీ భరత్



**కర్నూలు న్యూసిటి, మార్చి 14, ప్రభాతవార్తః** కర్నూలులో తాను మహిళల అభ్యున్నతి కోసం కృషిచేస్తానని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ ్యర్థి టీజీ భరత్ హామి ఇచ్చారు. నగరంలోని 5వ వార్డు చిత్తారివీధికి చెందిన మహిళలు టిడిపి నాయకురాలు లలితమ్మ అధ్వర్యంలో మౌర్యఇన్‌లో టీజీ భరత్ కార్యాలయంలో ఆయనకు మద్దతు ఇచ్చిన పార్టీలో చేరారు. భరత్ వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ టీజీ భరత్ గెలుపుతో కర్నూలుకు మేలు జరుగుతున్న నమ్మకం తమకుందన్నారు. అందుకే తాము టీజీ వెంట నడిచేందు వచ్చామన్నారు. టీజీ భరత్ మాట్లాడుతూ కర్నూలులో ఉన్న మహిళలకు భద్రత, ఆర్థిక భరోసా కల్పించడం తన బాధ్యతగా తీసుకుంటానని చెప్పారు. ప్రతిమహిళా ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మహిళా నాయకురాళ్ల రాజ్యలక్ష్మీ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకు స్వాగతం పలికిన చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి



**ఆవుకు, మార్చి 14, ప్రభాతవార్తః** బనగానపల్లె పట్టణంలో గురువారం నిర్వహించిన వైయస్ఆర్ విగ్రహా విష్కరణ ఈబిసి నేస్తం, మరియు నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రి భవన ప్రారం భోత్సవానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేసిన సందర్భంగా వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, ఆవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి, కెడిసిసి చైర్మన్ చల్లా విజయ భాస్కర్‌రెడ్డి, ఆవుకు ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, మరియు కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం..

**- ప్రతి ఒక్కరు టిడిపికే ఓటు వేయాలి**
**- డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి**



**బేతంచెర్ల, మార్చి 14, ప్రభాతవార్తః** ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకపాలన, అవినీతి పాలతో అభివృద్ధి కుంటుపడిందని ఆది టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్న విషయాన్ని గుర్తించి రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు టిడిపికే ఓటు వేయాలని డోన్ నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కోట జయసూర్యప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నగర పంచాయితీ పరిధిలోని ఐదవ వార్డుతో పాటు మండల పరిధిలోని గోరుమానుకొండ, సీతారామాపురం, శంకరాపురం గ్రామాల్లో బాబుష్యూరిటి-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల్లో ఆయన ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం సాగునీరు లేక చాలకాలంగా ఇబ్బందులకు గురవుతుందని దీనిపై ఆర్థికమంత్రి దృష్టిపెట్టకుండా తానేదో చేశానంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ నుండి సాగునీరు అందిస్తున్నామని చెప్పుతున్నప్పటికి కేవలం వర్షాకాలంలో మాత్రమే రిజర్వాయర్ నీళ్ల ఉంటాయని మిగిలిన రోజుల్లో రిజర్వాయర్ భూమి లూజుసాయిల్ కావడంతో ఎండకాలం నీరు నిల్వ ఉండే ప్రసక్తిలేదని తన తండ్రి విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే తేలిందన్నారు. కేవలం మాటలు చెప్పడం తప్పా చేసింది ఏమిలేదని ఆయన అన్నారు. అన్నివర్గాల అభివృద్ధి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ద్వారానే సాధ్యమవుతుందని రాబోయే ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఆయనతో పాటు టిడిపి మండల కన్వీనర్ యల్లా నాగయ్య, పార్లమెంటు ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మీ, పోలూరు రాఘవరెడ్డి, ఎరుకలచెరువు శివ, కౌన్సిలర్ రామాంజనేయులు, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులయాదవ్, భీమేశ్వర్‌రెడ్డి, ఎవి సుబ్బారెడ్డి, భీమారెడ్డి, జంగమ్మయ్య, రాష్ట్ర గొర్రెల పెంపకందారుల సంఘం చైర్మన్ నాగేశ్వర్‌యాదవ్, రవీంధ్రనాయక్, వెంకటరాముడు, ఆశ్వర్థ్, తులసిరాముడు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిమాన్వితుడు.. గంజహళ్లి బడేసాహేబ్..!





**గోనెగండ్ల మార్చి 14 ప్రభాతవార్త** కులమతాలకు అతీతంగా ..భక్తుల గుండెల్లో మహిమాన్వితుడుగా విరాజిల్లుతున్న గంజహళ్లి బడేసాహేబ్ ఎమ్మిగనూరు నియోజకవర్గం, గోనెగండ్ల మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీ సద్గురు మహాత్మ బడేసాహేబ్ స్వాముల దర్గా ఎంతో ప్రసింద్ధిగాంచింది. ప్రతి ఏటా జరిగే స్వామి వారి ఉత్సవాలకు జిల్లాలోనే కాక ఏపీ, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ఈ ఉరుసు సమయంలో గంజహళ్లి గ్రామంలో ఇసుక వేస్తే రాలదన్నట్లు భక్తులు తరలివస్తారు. శ్రీశ్రీసద్గురు మహాత్మ బడేసాహేబ్ వారి 330వ ఉరుసు మహోత్సవాలు ఈనెల 15వతేదీన శుక్రవారం శ్రీవారి గంధం, 16వతేదీన శనివారం శ్రీవారి ఉరుసు, 17వతేదీన ఆదివారం శ్రీవారి జియారత్ ఉంటుందని దర్గా పీఠాధిపతులు తెలిపారు.

**-స్వామి చరిత్ర...ః** కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ తాలుక పొదల కందకూరు గ్రామానికి చెందిన బీయమ్మ, జిందేసాహేబ్‌ల కుమారుడు శ్రీశ్రీసద్గురు మహాత్మ బడేసాహేబ్. పువ్వు పుట్టగానే పరిమిళిస్తుందని అన్న చందంగా బడేసాహేబ్ చిన్ననాటి నుండే ఆధ్యాత్మికను వంటిపట్టించుకున్నాడు. తన మహిమలు చూపుతూ గంజహళ్లి గ్రామానికి చేరుకున్నాడు. ఈ గ్రామంలో అనేక మహిమలు చూపడమేకాక ప్రజల కష్టాలు తీర్చి మహిమాన్వితుడిగా పేరుగాంచాడు. ఆ రోజుల్లో తాను ఉన్న చోటి నుంచే ప్రముఖ పుణ్యక్షేత్రాలను భక్తులకు చూపించే వారని, ఎన్నో మహిమలు చూపించి భక్తులను మైమరిపించేవారని. 1894 సంవత్సరంలో స్వామివారు జీవసమాధి అయ్యారు. నాటి నుండి స్వామి వారి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తారు.

**ః-ఇక్కడ పాలు అమ్మరు....కొనరు...ః** గంజహళ్లి గ్రామంలో బడేసాహేబ్ స్వామి ఆజ్ఞ ప్రకారం పాలు అమ్మరు, కొనరు. అంతేగాకుండా గ్రామ శివారులో ఆవును వధించరు. ఆవును వధిస్తే వారికి కుష్ఠువ్యాధి రావడమేగాక, వారి కుటుంబం అంతరించిపోతుందని తరాలుగా వస్తున్న ఆచారం.

**;-పతి గురువారం అన్నదానం..ః** ఇక్కడకి వచ్చె వందలాది భక్తులకు ప్రతి గురువారం అన్నదానం కార్యక్రమం చేపడుతారు. అలాగే ప్రతి అమవాస్య రోజున భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తారు.

**ః- ప్రత్యేక ఏర్పాట్లు...ః** ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే ఉరుసును పురస్కరించుకుని దర్గా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీటి వసతి, చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తారు. దర్గాను రంగులతో అందంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు. ఎమ్మిగనూరు ఆర్టీసీ డీపో భక్తుల కోసం ప్రత్యేక బస్సులను నడుపుతుంది. గోనెగండ్ల సీఐ రామకృష్ణయ్య, పోలీస్ సిబ్బ ందిలో ఉరుసును పురస్కరించుకుని గట్టి బందోబస్తు నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవటంతోపాటు ఉరుసుకు వచ్చే మహామహాలకు, నాయకులకు దర్గాను సందర్శించుకుని పూజలు చేసుకునేందుకు వచ్చే భక్తులకు బందోబస్తు నిర్వహిస్తారు,

## జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం దేశానికే ఆదర్శం

**-150 ఎకరాల్లో రూ.1,011 కోట్లతో నిర్మించనున్న న్యాయ విశ్వవిద్యాలయం**



**కర్నూలు విద్య, మార్చి 14, ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా కేంద్రమైన కర్నూలులో జగన్నాధగట్టుపై ఏర్పాటు చేయనున్న జాతీయ న్యాయ విశ్వవిద్యాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫైలాన్‌ను అవిష్కరించారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డి, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ మాంధాత సీతారాం మూర్తి, లోకాయుక్తా చీఫ్ జస్టిస్ పి లక్ష్మణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ న్యాయ కార్యదర్శి డి సత్యప్రభాకర్, జిల్లా కలెక్టరు డా.జి సృజనలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 150 ఎకరాల్లో రూ.1.011 కోట్లతో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించడం దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాట్ల గురించి వివరించారు. కలెక్టరు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో ఈ విశ్వవిద్యాలయం ఒక అభివృద్ధికి సూచికగా ఉండబోతుందని తెలిపారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ అధ్వర్యంలో న్యాయ విశ్వవిద్యాలయం పనులు నిర్విరామంగా పూర్తి అవుతాయన్నారు. ప్రజారోగ్య పురపాలక సాంకేతికశాఖ అధ్వర్యంలో అమృత్ 2.0 పథకం నగరపాలక సంస్థ యందు రూ.131.84 కోట్లతో నిర్మించనున్న 35.6 మిలియన్ల లీటర్లను రోజుకు మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలను, మరికొన్ని చోట్ల మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలను ముఖ్యమంత్రి ఫైలాన్‌ను అవిష్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నుండి



జగన్నాధ గట్టుపై న్యాయ విశ్వవిద్యాలయానికి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టరు డా.సృజన, రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సభ్యులు జె శ్రీనివాసరావు, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, పత్తికొండ, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, హాఫిజ్‌ఖాన్, డా.సుధాకర్, ఎ గ్రకోట చెన్నకేశవరెడ్డి, కంగాటి శ్రీదేవి, జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్యా, కుడా చైర్మన్ కోట్ల హార్షవర్ధన రెడ్డి, నగర మేయర్ బి వై రామయ్య, వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, కెడిసిసి బ్యాంకు చైర్మన్ విజయ మనోహరి, గ్రంధాలయ సంస్థ చైర్మన్‌సుభాష్ చంద్రబోష్ మార్కెట్‌యార్డు

2లో

## ఫఫ్ షీట్లకు పాత రేకుల షెడ్లకు తేడా తెలియని వెర్రి విపక్షాలు

**- అధికారమే పరమావధిగా ఏకమైన కుట్రల కూటమి ప్రజల కన్నీళ్లకు ఏమి సమాధానం చెబుతుంది**
**- శ్రీకృష్ణదేవరాయుల సైన్యంలో సమరయోధులు వాల్మీకులు**
**- వాల్మీకి భవనాన్ని ప్రారంభించిన ఆర్థిక మంత్రి బుగ్గన**



2లో

**బేతంచెర్ల, మార్చి14, ప్రభాతవార్త:** అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో లేయర్లుగా తయారుచేసిన ఫఫ్ షీట్లకు పాత రేకుల షెడ్లకు తేడా తెలియని వెర్రి విపక్షాలు వారి హయాంలో సామాన్యులకు ఉపయోగపడే ఒక మంచి పనైనా చేశారా అధికారమే పరమావధిగా ఏకమైన కుట్రల కూటమి నేటి వరకు మీ వల్ల కన్నీరు పెడుతున్న ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి టీడీపీ నాయకులను ప్రశ్నించారు. గురువారం మండల పరిధిలోని హెచ్‌కొట్టాల గ్రామ సమీపంలో రూ.2.50కోట్లతో నిర్మించిన వాల్మీకి భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్య...

## తిక్కారెడ్డికి టికెట్ రాకపోవడంతో కార్యకర్తలు ఆత్మహత్య యత్నం..

**- ఒంటిపై డీజిల్ పోసుకుని నిరసన తెలిపిన తిక్కారెడ్డి వర్గీయులు..**
**- దిష్టిబొమ్మ దగ్ధం..రెండో జాబితాలో తిక్కారెడ్డికి మొండిచెయ్యి..**



2లో

**కోసిగి, మార్చి 14, ప్రభాతవార్త :** మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్‌ను పాలకుర్తి తిక్కారెడ్డికి కేటాయించక పోవడంపై కోసిగిలోని తిక్కారెడ్డి వర్గీయులు ఆందోళనలు చేపట్టారు.. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం స్థానిక బండిమెట్ట వద్ద ఒంటిమీద డీజిల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు.. టీడీపి దిష్టిబొమ్మను దగ్ధం చేసి అందులో ఆహుతి అయ్యేందుకు కార్యకర్తలు ప్రయత్నించారు..వారిని కొంత మంది అడ్డుకోవడంతో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు.. మరి కొంత మంది గోడకు తలను బాదుకుని తలలు పగులగొట్టుకున్నారు..

## ఎంఎల్‌ఏ అభ్యర్థిగా.. గిత్తా జయసూర్యను ఎంపిక చేసిన.. తెదేపా అధిష్టానం

**: మాండ్ర, గౌరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జయసూర్య**



**నందికొట్కూరుటౌన్, మార్చి 14, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో నందికొట్కూరు నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా గిత్తా జయసూర్య పేరును గురువారం తెలుగుదేశం అధిష్ఠానం ప్రకటించడంతో నందికొట్కూరు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం రెండవ విడతలో భాగంగా జయసూర్య పేరు ప్రకటించడం పట్ల ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బాణసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానంద రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డిల ప్రత్యేక చొరవ వల్లే తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా వారికి రుణ పడి ఉంటానంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనకు సీటు కేటాయించిన తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, నాయకులు నారా లోకేష్, అచ్చంనాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సూచనలతో ఇప్పటికే నందికొట్కూరు నియోజకవర్గంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఊరిలో పర్యటించామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులతో కలిసి నియోజకవర్గంలో చురుగ్గా పర్యటిస్తూ వైసీపీ అసమర్థ పాలనను ప్రజలకు వివరించి టీడీపీని గెలిపించాలని ప్రజలను కోరుతామన్నారు. పార్టీ ఆదేశాలను బేఖాతరు చేయకుండా ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు కదులుతామన్నారు. నంది కొట్కూరులో తెలుగు దేశం పార్టీకి భారీ మెజారిటీ సాధించి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు భారీ విజయాన్ని గిఫ్ట్‌గా ఇస్తామన్నారు.



# రామిరెడ్డి అన్నకు ఓటు వేస్తేనే.. మీ జగన్ సీఎం అవుతాడు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అదికారములోకి వచ్చినప్పటినుండి ప్రజల సంక్షమమే తన ద్యేయంగా పెట్టుకుని రాష్ట్రాన్ని అన్ని విదాలా అబివృద్ది పథము నడిపించామని చెప్పారు.గతంలో 2014లోముఖ్యమంత్రిగా కొనసాగిని చంద్రబాబు చేయలేని పనులను తాను చేసి చూపించానని చెప్పారు. గతంలో పించను కోసం ఎన్నో రోజులు పడిగాపులు కాచేవారని అది కూడా అగ్రామంలలో ఎవరైన పోతే అపుడు కూడా అగ్రామ జన్మ భూమి కమిటి కనికరిస్తే మీకు పించను వచ్చేది దానిని రూపు మాపి ఏకంగ ఎంత మంద ఇన్న 60సంవత్సరాలు నిండితే చాలు మీ ఇంటి వద్దకు వాలంటరీలు చిరునవ్వుతో వచ్చి అవ్వ,తాత మీకు పించను వస్తుంది సంతకాలు చేయండి అంటు మీ ఇంటి తలుపు తట్టి ఇస్తున్నారని చెప్పారు. ఇవన్నీ మ ఈబిడ్డ ఉంటే జరుగతాయి లేకుంటే అన్ని సమూలంగా నామరూపాలు లేకుండా పోతాయని దానిని గమనించాలని కోరారు.గతంలో ఏ పథకాలు ఉన్నాయో అసలు అవి వస్తాయో రావో కూడా తెలియని పరిస్థితులు ఉండేవి అలాంటి దానిని సమూలంగా మార్పు చేస్తు మీ గ్రామంలో సచివాలయం ఏరా ్పటు చేసి మీకు తెలిసిన వారికే అక్కడి ఉద్యోగము ఇచ్చి మీకు అన్ని సదుపాయాలు కల్పించామని చెప్పారు.ముఖ్యంగా పేదరికముల్లో ఉన్న నా అక్క చెల్లెల అర్థిక సౌలబ్యమును కోరకు తాను ఈ నవర్నాలను ప్రవేశ పెట్టామని చెప్పారు. ఒకటవ తారీకునే మీ తలపు తిట్టి మరీ మీకు అన్ని పథకాలు అందిస్తున్న మీ బిడ్డ ప్రభుత్వంను మరోసారి అశీర్వదించాలన్నారు.అమ్మవడి పాలువలా వడ్డి, అసరా, చేయూత, కాపు నేస్త, విదేవీ విద్యా , రైతు భరోసా,విద్యాదీవెన,వసతి దీవెన లా నేస్త, ఈబిసి నేస్త ఇలా ముఖ్యమంత్రిగా బాద్యలు చేపట్టినప్పటి నుండి కులం, మతము చూడకుంటా ఏపార్టి ఓటు వేశాడు అనేది పక్కన పెట్టి పేదవాడు అయితే చాలు వారికి అన్ని చేశామని చెప్పారు. ఇక్కడ కులం, మతలేదు. ఉన్నదల్లా ఒక్కటే పేదవాడు అయితే చాలు ప్రభుత్వం వారికి అండగా నిలిచిందన్నారు.నేడు బటన్ నొక్కడముతో రా ష్ట్రంలో ఉన్న 493569మంది ఈబిసి మహిళలకు నేరుగా వారికి ఖాతాలోకి 15000జమ అవుతుందని చెప్పారు,. బటన్ నొక్కడము జరుగుతుంది కాని డబ్బులు మాత్రము ఒక రోజు అటో ఇటో ఖచ్చితముగా ఖాతాలో పడుతుందని చెప్పారు. ఈ బిసి నేస్తలో రాష్ట్ర వ్యాప్తంగా రూ 1877 కోట్లు వారికి అందిస్తున్నామని చెప్పారు. నా యస్సి యస్‌టి.బిసి మైనార్టిల అక్కచెల్లెలమ్మలకు నేరుగా అన్ని పథకాల ద్వారా ఈ నెల 58నెలల మీ బిడ్డ ప్రభుత్వంలో 3314000కోట్లు వారి ఖాతాలో జమ చేశామని చెప్పారు. ఈ 58నెలల కాలంలో మీబిడ్డ ప్రభుత్వంలో నేరుగా లంచాలు లేకుండా మీ ఖాతల్లోకి డబ్బులు జమ చేశామని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలా చేయలేదని ఒక్క మీ బిడ్డ ప్రభుత్వలో ఈ విప్లవాత్మక మార్పుకు నాందిపలికిందని చెప్పారు. గతంలో 14సంవత్సరాల పాటు,ముఖ్యమంత్రిగా పాలించిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో మీ బ్యాంకు ఖాతాలను ఇపుడు మీ బిడ్డ జగన్ ప్రభుత్వలో మీ ఖాతాలను ఒక్క సారి సరిశీలించుకోండి నాడు మీకు అందినది సున్నా మీ బిడ్డ అందించినది ఎన్ని లక్షల్లో మీకే తెలుస్తుందని చెప్పారు. తాను మ్యాన్‌ఫెస్టోనుఒక బైబిల్, ఖురాన్,భగవత్‌గీతగా బావించి అందులో పొందు పరచిన వాటిని పొందపరిచని వాటిని కూడా 99శాతము పూర్తి చేశానని చెప్పారు. అయితే ఇపుడు మీ బిడ్డను ఎదుర్కోవడానికి మూడు పార్టిలు ఏకమైనాయని చెప్పారు.వారు కొత్త కొత్త రంగులతో మ్యాన్‌ఫెస్టోను చూపిస్తు మీకు మాయ మాటలు చెప్పడానికి సిద్దమైనారని చెప్పారు. గతంలో ఇపుడు ఏకమైన ముగ్గురు 2014లో మ్యాన్‌ఫెస్టో అంటు మీ ముందుకు వచ్చారు ఏఒక్కటి చేయలేన్నారు.మహిలక్ష్మి అన్నారు ఏడాదికి రూ 25లక్షలు ఇస్తామన్నారు.,ఇచ్చారా? మద్య షాపులు ఎత్తి వేస్తామన్నారు చేశారా, గర్బిణి స్త్రీలకు రూ 10000అన్నారు. నిరుద్యోగ బృతి అన్నారు. ఇచ్చారా?, సైకిల్లు అన్నారు ఇచ్చారా., అలాగే 12వ ఒట గ్యాస్‌లు అన్నారు. నెల కే 100కే అన్నారు ఇచ్చారా?, కుటీర పరిశ్రమ అన్నారు ఏరా ్పటు చేశారా అంటు ప్రశ్నించారు. ఇలా వారి మ్యాన్‌ఫెస్టో ఎన్నికల అనంతరము చెత్తకుప్పల్లో కలుస్తుందని ఎద్దేవా వేశారు. ఇందులో ముగ్గరు ముగ్గరే ఒకరు దగాకోరు, మరోకరు విలువలు లేని వ్యక్తులు మరొకరు మాయమాంత్రికులు ఇలా మిమ్ములను మరో సారి దగా చేసి మోసము చేయడానికి వస్తున్నారని చెప్పారు.ఇక్కడ ఉన్న తెలుగు దేశం అభ్యర్థి చాలా ధనవంతుడు, అయనమీకు ఓటు 2000 ఇచ్చానా ఇవ్వవచ్చు దానికి తీసుకుని మన రామిరెడ్డిని గెలించాలి. అయన గెలిస్తేనే మీ బిడ్డ జగన్ ముఖ్యమంత్రి అవుతాడు అయన గెలువక పోతే నేను సియంను కాలేని చెప్పారు. అందుకే ఇక్కడ రామిరెడ్డి అన్నను గతంలో కంటే బారీ మెజార్టితో గెలిపించాలని కోరారు.మరోమారు చెబుతన్నా మాయలు,దగాకోరు వివాహా వ్యవసథ్ద మీద నమ్మకములేని వ్యక్తులకు నమ్మి మోసపోద్దని చెప్పారు.

## జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం దేశానికే ఆదర్శం

**(మొదటి పేజీ తరువాయి ) :** చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వకర్త బుట్టా రేణుక, కోడుమూరు నియోజకవర్గ సమన్వకర్త డా.ఆదిమూలపు సతీష్, ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త వీరుపాక్ష, బిసి కార్పొరేషన్ డైరెక్టరు సాయినాధ్, మాజీ శాసనసభ్యులు ఎస్వీ మోహన రెడ్డి, కాబోయే నగర మేయర్ ప్రస్తుత కార్పొరేటర్ సత్యనారాయణమ్మ, వైఎస్సార్ లీగల్‌సేల్ అధ్యక్షులు మనోహర్‌రెడ్డి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయ రాజధానిగా కర్నూలును ఏనాడో ప్రకటించామని ఇందుకు ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్నోచర్యలు చేపట్టామని పేర్కొన్నారు. జిల్లాలోని కల్లూరు మండలం లక్ష్మీపురంలోని జగన్నాథ గట్టుపై నిర్మిస్తున్న ఈ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం భవిష్యత్తులో వేల మందికి ఉపయోగపడుతుందని ఈరాష్ట్రంతో పాటు మిగతా రాష్ట్రాలు కూడ ఈజాతీయ న్యాయవిశ్వవిద్యాలయం పట్ల మంచి పేరుతీసుకువచ్చే ్చవిధంగా కృషిచేయాలని కోరారు. అనంతరం బనగానపల్లెలోని వైయస్ఆర్ బిసి నేస్తం పథకం కింద నిధులు ఇచ్చేందుకు బనగానపల్లె ప్రాంతానికి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వెళ్లారు.

## తిక్కారెడ్డికి టికెట్ రాకపోవడంతో కార్యకర్తలు ఆత్మహత్య యత్నం..

**(మొదటి పేజీ తరువాయి ) :** గత 15 సంవత్సరాల నుండి మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపిని బలపరస్తూ, దేశం కార్యకర్తలను, మండల స్థాయి టీడీపి నాయకులను ఆదుకుంటూ తెలుగుదేశం పార్టీ ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ నియోజకవర్గంలో పార్టీని ఒక స్థాయికి తీసుకొచ్చిన పాలకుర్తి తిక్కారెడ్డికి కాకుండా రెండు నెలల క్రితం వైకాపా నుండి టీడీపిలోకి వచ్చిన మాధవరం రాఘవే ంద్రరెడ్డికి నియోజకవర్గ టికెట్ ఇవ్వడం మంచి పద్ధతి కాదన్నారు..మంత్రాలయం ఇంచార్జీ తిక్కారెడ్డికే తమ మద్దతు ఉంటుందని, తొందరపాటు నిర్ణయాల వల్ల మంత్రాలయం టికెట్‌ను రెండో జాబితలో తిక్కారెడ్డికి ఇవ్వకపోవడం పార్టీ అధిష్టానానికే మాయన మచ్చగా మిగులుతుందన్నారు..తమ నేత తిక్కారెడ్డికి పార్టీ టికెట్ ఇవ్వలేని పక్షంలో కోసిగి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు పార్టీ పదవులకు రాజీనామా చేస్తామని హెచ్చరించారు..చంద్రబాబు వైఖరిపై నిరసనలు తెలుపుతూ డీజీలు పోసుకుని రోడ్డుపై బైటాయించారు..

## ఫఫ్ షీట్లకు పాత రేకుల షెడ్లకు తేడా తెలియని వెర్రి విపక్షాలు

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రకాష్‌రెడ్డి ఏమి అభివృద్ధి చేశారు రేకులు తప్ప అని ప్రశ్నించిన కథనాలు రావడంతో పరోక్షంగా స్పందించిన మం త్రి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కాలానుగుణంగా వస్తున్న వాతావరణ మార్పులకు అనుగుణంగా లేయర్లు లేయర్లుగా ఉండే ఫఫ్ షీట్లకు పాత రేకు షెడ్లకు తేడా తెలియకుండా విపక్షాలు మాట్లాడడం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని ఆయన అన్నారు.అధికారమే పరమావధిగా కొన్ని ఏళ్లపాటు రెండు వర్గాలుగా ఉండి ఇతరులను రెచ్చగొట్టి దాదాపు 200 మంది ప్రాణాలను బలిగొన్న మీరు ఇప్పుడు ఏకమై మీ వల్ల కన్నీరు పెడుతున్న కుటుంబాలకు ఏమి సమాధానం చెబుతారని కోట్ల,కెఇ వర్గాలకు సూటిగా ప్రశ్నించారు.గతంలో కాంట్రాక్టర్లు బాగుపడతారని డోన్‌లో ఏ నిర్మాణం చేపట్టలేదా అని ఆయన అన్నారు.కాంట్రాక్టర్లు లేకుండానే నిర్మాణాలు సాధ్యమవుతాయా అని ఆయన ప్రశ్నించారు.అధికారం ఉన్నా లేకున్నా జనంతో ఉండేవారే సీమలో మగాళ్లు అని ఆయన అన్నారు.చుక్కనీరులేని ప్రాంతాన్ని నీళ్లు చాలు అని కుళాయి కట్టేసే విధంగా చేశామని ఆయన అన్నారు.జనం గొంతెండుతున్న జనం గొంతులు కోసే ఫ్యాక్షనా మీ రాజకీయమని ఆయన ప్రశ్నించారు.మీ హయాంలో కనీసం సామాన్యులకు ఉపయోగపడే ఒక్క మంచి పనైనా చేశారా అని ఆయన ప్రశ్నించారు.ఇలాంటి వారా మమ్మల్ని ప్రశ్నించిదేని ఆయన అన్నారు.అన్ని వర్గాలను అభివృద్ధి చేయడంలో భాగంగానే వాల్మీకుల కోసం రూ.2.50కోట్లతో వాల్మీకి భవన్‌ను నిర్మించడం జరిగిందని వాల్మీకులు శ్రీకృష్ణదేవరాయులు సైన్యంలో సమరయోధులుగా పనిచేశారని ఆయన పేర్కొన్నారు. వాల్మీకులు తరతరాలుగా ప్రభుత్వ పాలనలో గ్రామ సేవకులుగా కీలక భూమిక పోషిస్తున్నారని పోలీసు వ్యవస్థలేని కాలంలో రక్షకభటులుగా పనిచేసిన ఘనత వాల్మీకులకే దక్కిందన్నారు.సమాజంలోని అన్ని వర్గాలతో సత్సంబంధాలు చేసుకునే గుణం వాల్మీకులకే ఉందన్నారు.అందుకే రాష్ట్రంలోని వాల్మీకులందరికి గతంలో ఎప్పుడులేని విధంగా వాల్మీకి భవన్‌లను నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు.విపక్షాలు మాట్లాడే అవగాహనరాహిత్య మాటలకు ప్రజలు మోసపోవద్దని ఎవరు ఏమి చేశారో గుర్తించి ఎవరి వల్ల మేలు జరిగితే వారికే పట్టం కట్టాలని ఆయన కోరారు.ఆయనతోపాటు ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీకృష్ణ, మల్లికార్జున, రామనాయుడు,రాముడు,పలువురు నాయకులు,కార్యకర్తలు,వాల్మీకులు పాల్గొన్నారు.

## ఆదోని టికెట్ ఆర్యవైశ్యులకు కేటాయించాలి

**నంద్యాల, 14 మార్చి, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని ఆదోని అసెంబ్లీ స్థానాన్ని ఆర్యవైశ్యులకు కేటాయించాలని ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నంద్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కార్యదర్శి బింగుమల్ల శ్యాంసుందర్‌గుప్తా, జిల్లా గౌరవాధ్యక్షులు ఖండే శ్యాంసుందర్‌లాల్ మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గ పరిధిలో ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో ఉన్నారని ఎన్నికల్లో గెలుపొందిన వారి విజయం వెనుక ఆర్యవైశ్యుల కృషి, పట్టుదల ఎంతో ఉందని తెలిపారు. ఆదోనిలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన విట్టా రమేష్‌కు టీడీపీ టికెట్ కేటాయించాలని చంద్రబాబును కోరుతున్నామని రమేష్‌కు టికెట్ కేటాయిస్తే విజయం సాధించి టీడీపీకి కానుకగా ఇస్తామని వారు పేర్కొన్నారు. ఈసమావేశంలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు కాల్వ విజయశేఖం, మామిళ్ల నాగరాజు, శ్రీనివాస దత్తాత్రేయ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పుల్లమ్మమృతికి వైసీపీ నాయకుల సంతాపం



**చాగలమర్రి, మార్చి14, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు,ఉపసర్పంచ్ తోట ఓబులేసు తల్లి పుల్లమ్మ(70) గురువారం ఆకస్మాత్తుగా మృతి చెందింది.విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు సాగు నీటి సంఘం అధ్యక్షులు శేషు రమేష్,ఎంపిటిసి వెంకటరాముడు,నాయకులు రహిమాన్, సుబ్బరాయుడు, చాంద్‌బాషా, దస్తగిరి,ఓబయ్య,నరసింహులు పుల్లమ్మ భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీజేపీతో పొత్తు



**చాగలమర్రి, మార్చి14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రయోజనాల కోసమే భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తెలిపారు.గురువారం స్థానిక చాగలమర్రి గుంతపాలెం వీధిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ఆమెకు నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు.అనంతరం గుంతపాలెం కాలనీకి చెందిన కాంట్రాక్టర్ బికారి,మహ్మద్ ఉసేన్,సద్దాం ఉసేన్,అల్తాఫ్,రఫి,ఇమాంబాషా,అహమ్మద్ ఉసేన్ మరో 40 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి భూమా అఖిలప్రియ ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ అరాచకాలను అణిచివేసేందుకే బీజేపీ,జనసేనతో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు.తాము బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని దుష్ర ్పచారం చేస్తున్న వైసీపీ నాయకులు కేసుల కోసం,వారి ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టి బీజేపీతో మీరు కలిసి ఉన్నప్పుడు తెలియదా అని ప్రశ్నించారు.రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా,పోలవరం,ప్రత్యేక నిధులను బీజేపీతో స్నేహంగా ఉన్నపటికి కూడా తేలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు.యువత కోసం ఒక పరిశ్రమ కూడా రాష్ట్రానికి తీసుకురాలేదని ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో ఒక ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని ఇప్పుడు మీరు ఏమి అందించారని ప్రశ్నించారు.కేవలం ఐదేళ్ల కాలంలో అక్కడక్కడా రోడ్లువేసి ఎన్నో రోడ్లు వేసి పెద్ద పెద్ద శిలాఫలకాలు ఆఘమేఘాల మీద ఏర్పాటు చేసుకుంటున్నరన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మేమెంతో అభివృద్ధి చేశామని చెప్పుకునేందుకే ఈ ఆర్భాటాలన్నారు.గ్రామాల్లో ఎక్కడికి పోయిన తాగునీటి సమస్య అధికంగా ఉందని వాటిని తీర్చే నాయకుడు కరువయ్యారన్నారు.నాయకుడంటే ప్రజా సమస్యలు తీరే ్చ వాడిగా ఉండాలని పారిపోయేవాడు నాయకుడు కాదన్నారు.తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రతిఒక్కరు తెలుగుదేశం పార్టీని ఆదరించి తమకు ఓటువేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రా ష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా,మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి,జిల్లా మైనార్టీ నాయకులు కొలిమి ఉసేన్‌వలి,కొలిమి షరీఫ్,జిల్లా టీడీపీ నాయకులు సల్ల నాగరాజు,జెట్టి నాగరాజు,మౌలాలి,అనిఫ్,అజీమ్,శేఖర్‌రెడ్డి,బ్రహ్మానందరెడ్డి,నూర్‌బాషా,నాగూర్,మాబాషా,బషీర్,షబ్బాల్ మొహిద్దీన్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి



**చాగలమర్రి, మార్చి14, ప్రభాతవార్త:** మండలంలోని బాలికలు కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఆ పాఠశాల ఎస్‌వో సునీత కోరారు.గురువారం ఆమె స్థానిక పాఠశాలలో మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,డ్రాపౌట్ బాలికలు,బీపీఎల్ దిగువన ఉన్నవారు ఈ దరఖాస్తులకు అర్హులన్నారు.మార్చి 12 నుండి ఏప్రిల్ 11వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.6,7,8,9 తరగతులు వెరిఫికేషన్ చేసి 16 నుండి 18వ తేది వరకు వారి లిస్ట్‌ను స్టేట్ ఆఫీస్‌లో ఉంచడం జరుగుతుందన్నారు.సెలెక్ట్ అయిన వారు 19వ తేది పాఠశాలలో లిస్ట్ ఉంచుతామని 19వ తేది నుండి 24వ తేది వరకు విద్యార్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ముఖ్యమంత్రి సభకు భారీగా తరలివెళ్లిన వైసీపీ నాయకులు



**కొలిమిగుండ్ల, మార్చి14, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల నుండి వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు బనగానపల్లెలో జరిగే ముఖ ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు భారీగా తరలివెళ్లారు.వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి ఆధ్వర్యంలో చింతలాయిపల్లె గ్రామ పంచాయతీ నుండి 16 బస్సులు,5 జీపుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు,మహిళలు తరలివెళ్లారు.మండల వ్యాప్తంగా సుమారు 200 వాహనాల్లో 1600 మందికి పైగా కార్యకర్తలు సీఎం సభకు తరలివెళ్లారు.మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో వైఎస్సార్‌సీపీ నాయకులు పేరం నందకిషోర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి,ఉలవల నరసింహులు,బిగాల వెంకటసుబ్బయ్య,నాగేశ్వరరావు మాదిగ తదితరుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజలు సీఎం సభకు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీజులు హాజరుతో సంబంధం లేకుండా హాల్‌టిక్కెట్లు ఇవ్వాలి



**బేతంచెర్ల, మార్చి14, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 18 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఫీజులు,హాజరుతో సంబంధం లేకుండా హాల్ టిక్కెట్లు ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ పలు ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు,హాజరు తక్కువగా ఉందని సాకులు చూపుతూ విద్యార్థుల భవిష్యత్తుకు మొదటి మెట్టు అయిన పదవ తరగతి పరీక్షలు రాయకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతుందని దీనిని ఉన్నతాధికారులు అరికట్టాలన్నారు.తక్కువ హాజరుపేరుతో డబ్బులు వసూళ్లు చేసే పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆయనతోపాటు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్,మనోహర్,ప్రశాంత్,ప్రసన్న,అరవింద్,మహమ్మద్ తదితరులు ఉన్నారు.

## నూతన దర్మకర్తల మండలి నియామకం

**కొత్తపల్లి, మార్చి14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో వెలసిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి నూతన ధర్మకర్తల మండలి నియామకం పూర్తయిందని ఈఓ కార్తిక్ గురువారం తెలిపారు. ఆలయ నూతన ధర్మకర్తల మండలిలో చైర్మన్‌గా బాలుసాని శ్రీనివాసరెడ్డి,సభ్యులుగా బంగి రాజు,పీ.నాగేంద్రమ్మ,దుద్యాల హరిత,కర్ణాటి ఈశ్వరయ్య,జీ.తిరుపతయ్య,ఎస్.బాలసుబ్రమణ్యంలను నియమిస్తు దేవదాయశాఖ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చాయని చెప్పారు.నూతనంగా ఎన్నికైన పాలకమండలి చైర్మన్,సభ్యులకు గ్రామ సర్పంచి శోభలత,ఎంపీపీ కుసుమలత వైకాపా మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి,వైకాపా నాయకులు రమేష్‌బాబు,నంద్యాల ఉస్మాన్ భాషా తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ కిడ్నీ డే పై విస్తృత ప్రచారం



**కర్నూలు అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రపంచ కిడ్నీ డే (డబ్ల్యుకేడి) (ప్రపంచ మూత్రపిండాల దినోత ్సవం)ను పురస్కరించుకొని కిడ్నీల ఆరోగ్యంపై కిడ్నీ రన్‌ను వైద్యులు మరియు నర్సింగ్ విద్యార్థులు కలిసి ఆసుపత్రి అవరణ నుంచి రాజ్‌విహార్ సెంటర్ కలెక్టరేట్ వరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ డా.వి.వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా కిడ్నీల ఆరోగ ్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిజిహెచ్ అండ్ కే ఎంసి నెప్రాలజీ అండ్ యూరాలజి అధ్వర్యంలో నగరంలో గురువారం కిడ్నీరన్ నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి గురించి అవగాహన పెంచడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఈసమస్యను ఎదురొ ్కవడంలో ప్రజలందరి భాగస్వామ్యం పెంచడానికి ఇదో మంచి ముందడుగన్నారు. కిడీ అనేది మన అవయంలో ముఖ్యభాగమని శరీరంలో ఎటువంటి చెడు పదార్థాలైన బహిర్గతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. కిడ్నీకి సంబంధించిన డైట్ ప్రతిఒక్కరు అనుసరించాలన్నారు. నాన్ వెజిటబుల్ ఫుడ్‌లో కూడ ప్రోటీన్స్ ఉంటాయి. అందులో అమ్లాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడ కిడ్నీలకు హానిచేస్తాయన్నారు. మంచి ఆరోగ్యానికి ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించాలని మంచి ఆహారం, వా ్యయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో నెప్రాలజిస్టు విభాగపు వైద్యులు డా.జికి ్ర, డా.అనంత్, డా.వెంకటపక్కిరెడ్డి, డా.శ్రీధర్‌శర్మ, యూరాలజి హెచ్ఓడి డా.సీతారామయ్య, ఆర్ఎంఓ డా.వెంకటరమణ, డా.శివబాలనగాంజన్ తదితరులు పాల్గొన్నారు.

## బాచేపల్లెలో బాబుష్యూరిటి-భవిష్యత్తుకు గ్యారెంటీ



**ఆళ్లగడ్డ, మార్చి 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాచేపల్లె, కొండంపల్లె గ్రామాల్లో గురువారం టిడిపి యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి బాబు ష్యూరిటి -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమం నిర్వహించారు. ఆయనకు గ్రామస్థులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. పార్టీలో చేరినవారికి కుండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి ఇంటింటికి తిరిగి బాబు సూపర్ సిక్స్ పథకాలు తెలిపి కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని మన ప్రభుత్వంలో అందరికి నా ్యయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నంద్యాల, 14 మార్చి, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంద్యాల పట్టణం పద్మావతినగర్‌లోని జనసేన కార్యాలయంలో గురువారం నంద్యాల జనసేన పార్టీ సమన్వయకర్త యాదవల్లి విశ్వనాథ్, నాయకులు పిడతల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు టీడీపీ ఎమ్మెల్యే అభ్యరి ఎన్ఎండీ.ఫరూక్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఏవీ.సుబ్బారెడ్డి, టీడీపీ యువ నాయకుడు ఫిరోజ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో కలిసికట్టుగా పనిచేసి తెదేపా విజయానికి ఫరూక్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, నందిగల్ల సందీప్, బింగుమళ్ల సాయి జయంత్, పబ్బతి రవి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలంలో పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి సుడిగాలి పర్యటన

**– వెల్దుర్తి మండలంలో రూ.1కోటికి పైగా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీదేవి..**



**వెల్దుర్తి, మార్చి14, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో గురువారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి సుడిగాలి పర్యటన చేశారు.మండలంలోని అల్లుగుండు,బింగిదొడ్డి గ్రామాల్లో రూ.1కోటికి పైగా నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శ్రీదేవి ఆయా గ్రామ వైకాపా నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ముందుగా అల్లుగుండు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామనాయకులు శ్రీరాంరెడ్డి ్డ,గ్రామస్తులు గజమాలతో సత్కరించి బాణసంచా కాల్చుతూ మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు.గ్రామంలో రూ.10లక్షలతో చేపట్టిన సిసి రోడ్డును,జలజీవన్‌మిషన్ కింద రూ.40లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంక్ ఇంటింటికి కొళాయిలు ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా పూజాకార్యక్రమాలతో ప్రారంభించారు.అదేవిధంగా గ్రామానికి చెందిన 34 మంది ఎస్సీలకు సీలింగ్ ల్యాండ్‌కు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను గ్రామనాయకుడు శ్రీరాంరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీదేవి అందించారు.అనంతరం మండలంలోని బింగిదొడ్డి గ్రామంలో రూ.48.60లక్షలతో నిర్మించిన సచివాలయం,రూ.23.94లక్షలతో పూర్తి చేసిన ఆర్‌బికె,రూ.20.84లక్షలతో నిర్మాణం చేపట్టిన డాక్టర్.వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ఎమ్మెల్యే శ్రీదేవి గ్రామనాయకులు జగన్‌మోహన్‌రెడ్డి,సర్పంచ్‌తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల వై కాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, గ్రామనాయకులు అల్లుగుండు శ్రీరాంరెడ్డి,బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి,వెంకటనాయుడు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,నాయకులు,మండల,సచివాలయం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలి



**నంద్యాల టెక్కె, 14 మార్చి, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో జరిగిన రూ.150కోట్ల కుంభకోణానికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజీనామా చేయాలని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్ డిమాండ్‌చేశారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఖలీల్ థియేటర్ ఎదుట సీఎం జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ.ఫిరోజ్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ ఇంతటి భారీ కుంభకోణం జరగడం తొలిసారి అని సంతలో పశువులను అమ్ముకున్నట్లు ఉద్యోగాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గ్రూప్–1లో జరిగిన అక్రమాలు హైకోర్టులో బహిర్గతం అయ్యాయని పోస్టును బట్టి రూ.2.50కోట్ల నుండి 1.50కోట్లకు అమ్ముకున్నారన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజీనామా చేయాలని ఫిరోజ్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 18 నుంచి ఒంటిపూట బడులు

**నంద్యాల విద్య, మార్చి 14, ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు, ఈనెల 18 నుంచి చివరి పనిదినమైన ఏప్రిల్ 23వ తేది వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు నిర్వహించాలి. పదవతరగతి పరీక్షలు జరిగే పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించే 7 రోజులు ఎలాంటి తరగతులు నిర్వహించరాదు. ఇలాంటి పాఠశాలలు సెలవు దినాలైన మార్చి 24, 31 తేదీల్లో, ఏప్రిల్ నెల 7, 13, 14,21 తేదిల్లో తప్పనిసరిగా పాఠశాలలు నిర్వహించాలని ఆదేశించారు. రెండవ శనివారం కూడ పాఠశాలలు పనిచేయాల్సి ఉంటుంది. ప్రార్థన 7.50 నుంచి 8 గంటలలోపు నిర్వహించాలని, 8 నుంచి 8.40 మొదటి పిరియడ్, 5 నిమిషాలు వాటర్ బెల్, 8.45 నుంచి 9.25 వరకు రెండవ పిరియడ్, 9.25 నుంచి 10.05 వరకు మూడవ పిరియడ్, 25 నిమిషాలు బ్రేక్ ఇచ్చారు. 10.30 నుంచి 11 వరకు నాల్గవ పిరియడ్, 11.10 నుంచి 11.50 వరకు ఐదవ పిరియడ్, 11.50 నుంచి 12.30 ఆరవ పిరియడ్ అనంతరం భోజనం పెట్టి విద్యార్థులను ఇంటికి పంపాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులు అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశించారు.

# నేడు నంద్యాలకు విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రాక

**నంద్యాల విద్య, మార్చి 14, ప్రభాతవార్త:** ఆ అధికారి ఏ జిల్లాలో పర్యటించినా ఓ సెన్‌షేషనల్, ఒక ప్రత్యేకమైన గుర్తింపు కలిగిన అధికారి జిల్లాకు వచ్చాడంటే ఏ అధికారి, ఏ టీచర్ సస్పెన్షన్ అవుతారో అన్న అధికారి 16వ తేది నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్న ఆ అధికారి రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్. రాష్ట్రంలో ఏ జిల్లాకు వెళ్లినా ముందుగా సమాచారం ఇవ్వకుండా పాఠశాలలను, కళాశాలలను, తనిఖీ చేయడం విద్యార్థుల తల్లిదండ్రులకు వెళ్లి వారి నుంచి విద్యాశాఖకు సంబంధించిన పుస్తకాలు, కిట్లు, దుస్తులు ఇచ్చినటువంటి వివరాలు అడిగితెలుసుకోవడం, తల్లిదండ్రులకు విద్యకు సంబంధించిన అంశాల గురించి చర్చించడం ఆయన ప్రత్యేకత. ఏవరైతే విద్యార్థులకు సంబంధించిన అంశాలను పూర్తిగా చదువు చెప్పక పోయినా, కిట్లను పంపిణి చేయకపోయినా పాఠ్యపుస్తకాలు, వర్కుబుక్కులు దిద్దకపోయినా ఆ ఉపాధ్యాయుడికి, ఆ ఎంఈఓకు, ఆ జిల్లా విద్యాశాఖాధికారికి చీవాట్లు తప్పవు. నంద్యాల జిల్లాకు వస్తున్నట్లు కడప విద్యాశాఖ ఆర్జేడికి, ఇంటర్ విద్యాశాఖాధికారులకు. జిల్లా విద్యాశాఖాధికారికి ముందుగానే సమాచారం పంపారు. శుక్రవారం సాయంత్రం నంద్యాలకు చేరుకుంటారని 16న శనివారం జిల్లాలోని పాఠశాలలను, కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేస్తారని సమాచారం అందించారు. నేను రైల్వేస్టేషన్‌కు చేరుకున్న సందర్భంలో ఏవరు కూడ స్వాగతం పలకాల్సిన అవసరం లేదని ఆదేశించారు. ఈ అధికారి జిల్లాకు వస్తున్నాడని అయా మండల 27 మండలాల ఎంఈఓలకు, హెచ్‌ఎంలకు సందేశాలు పంపి జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి, వారిని అలర్ట్ చేశారు. విద్యార్థులకు సంబంధించిన నోట్స్‌బుక్స్, సిలబస్‌ను, ఐఎఫ్‌పి ప్యానల్స్, బైజ్యూస్ ట్యాబ్స్, పాఠశాలకు సంబంధించిన అంశాలు, పరిశుభ్రత వంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# సిఎం పర్యటనకు బయలుదేరిన వైసీపీ నాయకులు




**ఆవుకు, మార్చి 14, ప్రభాతవార్త:** బనగానపల్లెలో గురువారం నిర్వహించిన సిఎం పర్యటనకు ఆవుకు మండలంలోని చల్లా కుటుంబం అధ్వర్యంలో వైసీపీ నాయకులు భారీ ఎత్తున తరలివెళ్లారు. ఆవుకు మండలంలోని ప్రతి గ్రామం నుండి భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లారు. ఈసందర్భంగా వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్నప్రభుత్వంలో ప్రజలందరికి నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు అందించడం జరిగింది. లబ్ధిదారులు మల్లి వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను ఒకపవిత్ర గ్రంధంగా భావిస్తు దానికి విశ్వసనీయతను తీసుకువచ్చిన వ్యక్తిగా జగన్‌రెడ్డి నిలుపుతారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, ఆవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి, కెడిసిసి చైర్మన్ చల్లా విజయభాస్కర్‌రెడ్డి, ఆవుకు ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్‌రెడ్డి, వైసీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, మరియు కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# హొళగుంద భక్తుల ఆధ్వర్యంలో అన్నదాన



**హొళగుంద,మార్చి 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని వరబసవేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ గాదిలింగప్ప తాత జోడు రథోత్సవానికి వెళ్లే భక్తులకు హొళగుంద భక్తులంతా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ప్రతి ఏడాది శరను గాదిలింగప్ప తాత జోడు రథోత్సవానికి వెళ్లే భక్తులకు ప్రతి ఏడాది అన్నదానం చేస్తామన్నారు. అలాగే అన్నదానంతో ఎంతో మంది ఆకలి తీర్చవచ్చన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మరణించిన కుటుంబాలకు జనసేన పార్టీ అండ



**ఆలూరు,మార్చి 14,ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేన ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు. బుధవారం రాత్రి మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో జనసేన పార్టీ పిఏసి సభ్యులు నాగబాబు తెర్నేకల్ వెంకప్పకు రూ.5లక్షల చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా వెంకప్ప మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలం చిరుమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన బాలమద్ది,హాలహర్వి మండలం కామినెహాల్ గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. రూ.500లు సభ్యత్వం తీసుకున్నందుకు ప్రమాదవశాత్తు మరణించిన వారికి నేడు భీమా రూ.5లక్షలు పొందారన్నారు. ప్రతిఒక్కరు రూ.500లు కట్టి జనసేన సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాదిత కుటుంబ సభ్యులు,జనసేన ఆస ్పరి మండల అధ్యక్షులు అరవింద్ కుమార్,జనసేన హాలహర్వి మండల అధ్యక్షులు చంద్ర,నాయకులు పాల్గొన్నారు.

# మానవాళి విముక్తికి మార్గదర్శి కారల్ మార్క్స్



**దేవనకొండ,మార్చి 14,ప్రభాతవార్త :** అసమాన మేధో సంపన్నుడు కార్ల్ మార్క్స్ అని సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసరావు,ఏపి రైతుసంఘం మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు,మండల గౌరవ అధ్యక్షులు వై కండప్పలు అన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో కార్ల్ మార్క్స్ 141వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్ల్ మార్క్స్ మార్చి 14,1883న అస్తమించారని గుర్తు చేశారు. మార్క్స్ గొప్పతనం అతని పేరు అని అతని పని రెండు యుగాలకు మనుగడ సాగిస్తాయన్నారు. మార్క్స్ జీవితం ఆయన సమాజానికి అందించిన వర్గ పోరాటమే సమాజ మార్పుకు చోదక శక్తిగా పని చేస్తుందనే సిద్ధాంతం అజరామరమన్నారు. మానవాళి మనుగడలో ఉన్నంతకాలం కార్ల్ మార్క్స్ జీవించే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఆచారి,వీరాంజనేయులు,కోదండ,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, మార్చి14,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా గురువారం జిల్లాకు వచ్చిన ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకేంద్రం సమీపంలోని జగన్నాథగట్టు వద్ద నిర్మించనున్న నేషనల్ లా యూనివర్శిటీకి భూమి పూజ కార్యక్రమానికై ముఖ్యఅతిథిగా హాజరైన సిఎం జగనన్నకు ఎమ్మెల్యే శ్రీదేవి పూలబోకె అందించి స్వాగతం పలికారు. పత్తికొండ నియోజకవర్గ స్థితిగతులపై సిఎంకు ఆమె ఈ సందర్భంగా వివరించారు.

# కోర్టులు మొట్టికాయలు వేసినా తీరుమారని ప్రభుత్వానికి ప్రజలే బుద్ధిచెప్పాలి



**బేతంచెర్ల, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో కేసుల్లో కోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వం తీరు మారడంలేదనడానికి గ్రూప్-1 విషయంలో అక్రమాలు జరిగాయని హైకోర్టు వెలువరించిన తీర్పు ఈనిదర్శనమని ప్రజలే ఈప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని టిడిపి మండల కన్వీనర్ యల్లా నాగయ్య, నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మిలు పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వం నిరుద్యోగులు, ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తు పాతబస్టాండ్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2018 గ్రూప్-1 నోటిఫికేషన్‌లో అక్రమాలు జరిగాయని సాక్షాత్తు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం చెప్పినా ఈ ప్రభుత్వానికి సిగ్గులేదనాన్నరు. ఏపీపీఎస్సీ కార్యాలయాన్ని వైసీపీ కార్యాలయంగా మార్చి ఉద్యోగాలు అమ్ముకొని నిరుద్యోగులకు మోసం చేస్తున్న ఈసైకో జగన్‌కు రాబోయే ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1కు బాధ్యులైన ఐపిఎస్‌లు సీతారామాంజనేయులు, గౌతం సవాంగ్‌లపై చర్యలు తీసుకొని ఈవిషయంలో పెద్దల పాత్ర ఏమిటో తేల్చేందుకు సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఎరుకల చెరువు శివ, పోలూరు రాఘవరెడ్డి, ఎంఎస్ తిరుమలేష్ చౌదరి, ఎ మహేష్, రవీంద్రనాయక్, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులయాదవ్, శ్రీధర్, మోహన్‌గౌడ్, జనసేన నాయకులు చల్లా మద్దిలేటి, శ్రీకంటి మధు, ఒ.నాగరాజు, అధికసంఖ్యలో ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన సైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆస్పరి,మార్చి 14,ప్రభాతవార్త :** మండల పరిధిలోని డి కోటకొండ పంచాయతీ మజార గ్రామమైన గార్లపెంట గ్రామానికి చెందిన జనసైనికుడు పుల్లప్ప అనారోగ్యంతో గత వారం క్రితం మృతిచెందాడు. వారి కుటుంబానికి ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ వెంకప్ప ఆదేశాల మేరకు జనసైనికులు రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా జనసేన మండల నాయకులు అరవిందు,బడేసాబ్,సోమశేఖర్‌లు మాట్లాడుతూ జనసైనికుడు పుల్లప్ప పార్టీ కోసం కష్టపడ్డారన్నారు. పుల్లప్ప అనారోగ్యంతో మృతిచెందడం చాలా భాదాకరమన్నారు. జనసైనికుడు పుల్లప్ప కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అధైర్య పడవద్దని వారి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. అనంతరం రూ.10వేలు వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు శివ,నరసింహ, రంజిత్,వీరేష్,హనుమేష్, సాయి,మంజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగమేళాలు నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు

**నంద్యాల విద్య, మార్చి 14, ప్రభాతవార్త:** ఉద్యోగమేళాలు నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతాయని వారి తల్లిదండ్రుల కుటుంబాల్లో కూడ ఆనందంగా ఉంటాయని శ్రీరామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి, బెంగుళూరుకు చెందిన అల్‌షెట్ టెక్నాలజీ, మనోసిస్ టెక్నాలజిస్ అధిపతులు బాబా ఫకృద్దిన్, నరేష్‌కుమార్‌లు పేర్కొన్నారు. గురువారం వివేకానంద అడిటోరియంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు అపూర్వ స్పందన లభించింది. 2024 సంవత్సరం ఫైనల్ ఇయర్ చదువుతున్న రామకృష్ణ విద్యా సంస్థల విద్యార్థులు కూడ ఈ ఉద్యోగమేళాలో పాల్గొన్నారు. సుమారు 150 మంది నిరుద్యోగ అభ్యర్థులు ఉద్యోగ ప్రాంగణాలకు హాజరయ్యారు. వీరికి మూడు రౌండ్‌లలో మౌఖీక పరీక్ష నిర్వహించి ఎంపిక చేశారు. నిరుద్యోగ సమస్య తగ్గించడానికి ఇటువంటి ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించడం చాల ఆనందంగా ఉందని వారి తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ప్రాంగణ ఎంపికకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులు చాల మంది ఎంపికయ్యారు. వీరికి ఏడాదికి రూ.2.40 లక్షల వేతనం ఉంటుంది. ఇటువంటి జాబ్ మేళాలు భవిష్యత్తులో మరెన్నో ఈకళాశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు యూసుప్, నరేష్‌కుమార్, మేఘన, రిషికలు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెబివి సుబ్బయ్య, ప్లేస్‌మెంట్ అఫీసరు డా.యువిఎస్ కుమార్, కె సంపత్‌కుమార్, లీలామాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ అవిర్భావ దినోత్సవం



**కర్నూలు విద్య, మార్చి 14, ప్రభాతవార్త:** జనసేన పార్టీ 11వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా కర్నూలు నగరం స్థానిక బిర్లా కాంపౌండ్ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు, జనసేన నాయకులు కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ 11 సంవత్సరాల ప్రయాణంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ముందుకు తీసుకెళ్లిన జనసైనికులకు అభినందనలు తెలిపారు. పవన్ కళ్యాణ్‌గారి ఆశయాలకు సిద్ధాంతాలకు కట్టుబడి ఆయన మాటే శాసనంగా భావించి ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న కార్యకర్తలకు నాయకులకు, పార్టీ 11వ అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు పిబివి సుబ్బయ్య, ముంజునాథ్, బజారి, సుధాకర్, షబ్బీర్, కృష్ణబాబు, ఉశేన్ పాల్గొన్నారు.

# తిక్కారెడ్డికి టికెట్ ఇవ్వకపోతే రాజీనామాలకు సిద్ధం



**మంత్రాలయం,మార్చి 14,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గ టిడిపి టికెట్ విషయంలో అధిష్టానం పునరాలోచన చేయాలని, తిక్కారెడ్డికి టిడిపి టికెట్ ఇవ్వకపోతే రాజీనామాలకు సైతం వెనుకాడబోమని టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ అన్నారు. గురువారం టిడిపి టికెట్ మాధవరం రాఘవేంద్రరెడ్డికి కేటాయించడం పట్ల తిక్కారెడ్డి వర్గీయులు మంత్రాయంలో ఆందోళన చేశారు. స్థానిక శ్రీమఠం నుండి రాఘవేంద్ర సర్కిల్ వరకు భారీర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గత 15 సం.లుగా టిడిపి పార్టీని, నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా తిక్కారెడ్డి కాపాడారన్నారు. రాఘవేంద్రరెడ్డికి టికెట్ కేటాయించడం వలన వైసిపి అభ్యర్థి బాలనాగిరెడ్డి గెలుపు నల్లేరుపై నడకలా మారుతుందన్నారు. కావున టిడిపి అధిష్టానం టికెట్ మరోసారి ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మల్లికార్జునరెడ్డి, పవన్‌కుమార్, హనుమంతు, భాస్కర్‌రెడ్డి, వట్టెప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా అవకాశం ఇస్తే ఆలూరు నుండి పోటీ చేయడానికి సిద్ధం..!

:- తెదేపా సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున



**హొళగుంద,మార్చి 14,ప్రభాతవార్త :** ఆలూరు నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే పోటీ చేయడానికి సిద్ధమని తెదేపా సీనియర్ నాయకుడు ఎల్లార్తి మల్లికార్జున అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత 15ఏళ్ల నుండి హొళగుంద మండలం నుండి పోటీ చేసినా ఎవ్వరు నెగ్గలేదని ఈసారి తనకు అవకాశం కల్పిస్తే ఆలూరు నియోజకవర్గం నుండి ఖచ్చితంగా గెలిచి చూపిస్తామన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం తిరుగుతూ టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అలాగే అన్ని వర్గాల వారిని కలుపుకునిపోయి ఆలూరు నియోజకవర్గంలో తెదేపా జెండాను ఎగురవేస్తామన్నారు. ఆలూరు నియోజకవర్గంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని తెదేపా అధికారంలోకి వస్తే సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. తెదేపా అదినేత చంద్రబాబునాయుడు తనకు ఒక్క అవకాశం కల్పించి టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గత 25ఏళ్ల నుండి ఆలూరు నియోజకవర్గంలో తెదేపా తరుపున ఎవ్వరు గెలవలేదని ఈసారి తనకు టికెట్ కేటాయిస్తే విజయఢంక మోగిస్తామన్నారు. సైకోపాలన చూసి ప్రజలు విసుగెత్తిపోయారని 2024ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమన్నారు.

# వైభవంగా చెంచులక్ష్మి, ఓబులేశ్వర స్వాముల కళ్యాణోత్సవం



**ఆస్పరి,మార్చి 14,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తొగలగల్లు గ్రామంలో వెలుగొందుతున్న శ్రీ భూనీల చెంచులక్ష్మి సమేత శ్రీ ఓబులేశ్వర స్వామి కళ్యాణోత్సవం గురువారం స్థానిక ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో వైభవంగా నిర్వహించారు. ఉదయం పూజారులు వీరనరసింహయ్య స్వామి,సత్యనారాయణస్వామి,లక్ష్మినారాయణ స్వామి,చెన్నకేశవ స్వామిలు ఉదయం 9గంటలకు ఓబులేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 9నుండి 10.30గంటల వరకు మేషలగ్నం నందు కళ్యాణం నిర్వహించారు. కళ్యాణానికి చుట్టుపక్కల గ్రామాలైన దొడగొండ,యాటకల్లు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. సాయంత్రం 7గంటలకు ప్రభావళి నిలబెట్టారు. రాత్రికి నందికోలు సేవ,పల్లకి సేవ,భజన కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజినేయ,గ్రామపెద్దలు లక్ష్మన్న,ఈరన్నాచారి,అహోబిలం,మాజీ సర్పంచ్ కృష్ణ,సుదర్శన్,చిట్టెన్న,జగన్నాథ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**ఆదోనిటౌన్, మార్చి14, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో బసవేశ్వర కమిటీ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సభ్యులు శేఖర్, బద్రి, సిద్దు, రాము, నరసప్ప, రాఘవారెడ్డి, నాగేశప్ప తదితరులు పాల్గొని మాట్లాడారు. వేసవికాలం కావడంతో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ పనులపై ఆదోని పట్టణానికి వచ్చే ప్రజలకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.

# పట్టణ అభివృద్ధి పనులు శరవేగం.. ఎంఎ రషీద్



**ఆత్మకూరు మార్చి14,ప్రభాతవార్త:** పట్టణ అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 6వ వార్డు పరిధిలోని ఇస్లాంపేటలో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.15లక్షలతో 165మీటరుల సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ముందుగా 16వ వార్డు కౌన్సిలర్ విజయ్‌చౌదరి ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్ మాట్లాడుతూ వేసవికాలంలో పట్టణ ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చేతిపంపులు, బోరు వాహనం ద్వారా మరమ్మత్తుల పనులు చేపట్టి ప్రజలకు వార్డులలో కావాల్సిన నీటి సదుపాయాలు కల్పించేందుకు చొరవ తీసుకున్నామని అన్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా సహకారంతో మున్సిపల్ కౌన్సిల్ తిర్మాణంలో ప్రవేశపెట్టి నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం పట్టణ ప్రజలకు డ్రైనేజి కాల్వలు, సీసీ రోడ్లు, నూతన విద్యుత్ దీపాలు, ఆహ్లాదకరమైన పర్యావణంను కల్పించేందుకు పట్టణ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. వేసవికాలంలో నీటి సమస్యపైన అత్యదిక దృష్టి సారించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో 6వవార్డు ఇంచార్జీ అహ్మద్‌రసూల్, వైసిపి నాయకులు తిమోతి, కుదుస్, శాలిపైల్వాన్, బోరువెల్ రహిమాన్, వార్డు కౌన్సిలర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహిస్తాం



**కొత్తపల్లి,మార్చి14,ప్రభాతవార్త :** ఈ నేల 18వ తేది నుంచి మండలంలో జరిగే పదవతరగతి పబ్లీక్ పరీక్షలను పకడ్బందీగానిర్వహిస్తామని ఎంఈఓ శ్రీరాములు,ఈనాయతుల్లాలు అన్నారు. గురువారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పది పరీక్షల నిర్వహణ అధికారులు ఇబ్రహీం,రఘుస్వామిల ఆధ్వర్యంలో ఇన్వీజిలేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కొత్తపల్లి,గోకవరం గ్రామాల్లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షకేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. విద్యార్థులకు ఎటువంటు ఇబ్బంది లేకుండా చుస్తామన్నారు. పరీక్షలను రెండు సెంటర్ల లో పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి తప్పిదాలు లేకుండా, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఇన్వీజిలేటర్ల సహకారం కావాలన్నారు. రెండు సెంటర్లలో 19 మంది ఇన్వీజిలేటర్లు విధుల్లో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఖాజామోద్దీన్,సురేంద్ర సింగ్ ఇన్వీజిలేటర్లు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1న అంతర్ రాష్ట్ర స్థాయి పాలబండలాగుడు పోటీలు


**కొత్తపల్లి,మార్చి14,ప్రభాతవార్త :** మండలంలోని యం.లింగాపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే పునరుత్థాన పండగ సందర్భంగా ఏప్రిల్ 1వ తేదీ సోమవారం అంతర్ రాష్ట్రస్థాయి పాలబండ బండలాగుడు పోటీలు (6 పండ్లలోపు విభాగం) నిర్వహిస్తున్నట్లు సి.యస్.ఐ చర్చి సంఘ పెద్దలు మరియు గ్రామ పెద్దలు తెలిపారు. పోటీలలో గెలుపొందిన వృషభరాజముల యజమానులకు దాతల ద్వారా నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొదటి బహుమతిగా రూ.40వేలు, రెండవ బహుమతిగా రూ.30వేలు, ముడవ బహుమతిగా రూ.20వేలు, నాల్గవ బహుమతిగా రూ.10వేలు, ఐదవ బహుమతిగా రూ.5వేలు, ఆరవ బహుమతిగా రూ.4వేలు దాతలచే బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొనువారు ఏప్రిల్ 1వ తేదీ సోమవారం ఉదయం 6.30 గంటల లోపు ఎంట్రీ ఫీజు రూ.400లు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సి.యస్.ఐ చర్చి సంఘ పెద్దలు మరియు గ్రామ పెద్దలు తెలిపారు. వివరాలకు 9676919274, 9573530046, 7995972488 పోన్‌నంబర్ లకు సంప్రదించాలని వారు తెలిపారు.


# రామ్‌కో సిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**కొలిమిగుండ్ల, మార్చి14, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని మీర్జాపురం గ్రామంలో రామ్‌కో సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 173 మంది వివిధ రకాల రోగులకు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రామ్‌కో సిమెంట్ పరిశ్రమ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామాల్లో నెలనెల ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించి ప్రజలకు మందులను పంపిణీ చేస్తున్నట్లు రామ్‌కో సిమెంట్ పరిశ్రమ యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు వెల్లడించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు రామ్‌కో సిమెంట్ పరిశ్రమ తనవంతు కృషి చేస్తుందని రెడ్డి నాగరాజు వెల్లడించారు. గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన వెల్లడించారు.

# ప్రవేట్ స్థలాలో ఇష్టారాజ్యంగా విద్యుత్ మెయిన్‌లైన్లు





**ఆత్మకూరు మార్చి14,ప్రభాతవార్త:** విద్యుత్‌శాఖ అధికారులు చేస్తున్న ఇష్టారాజ్య పనులతో ప్రజలకు విసుగెత్తిపోతున్నారు. ప్రవేట్ స్థలాలో విద్యుత్ మెయిన్ లైన్లను ఏర్పాటు చేయడంతో ఇంటి నిర్మాణానికి అడ్డుగా రావడంతో బాధితుడికి ఏమి చేయాలనో అర్థం కావడం లేదు. ఈ విషయంను పలుమార్లు ఆత్మకూరు విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణ సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఐస్‌ఫ్యాక్టరి సమీపంలో పట్టణానికి చెందిన కుదుష్ అనే బాధితిడి ఖాళీ స్థలంలో ఆత్మకూరు నుంచి కరివేనకు సబ్ స్టేషన్‌కు మెయిన్ లైన్ ఇవ్వడం జరిగింది. స్థంబాలు వేసే కాంక్రట్టార్ ఇష్టానురాజ్యంగా వేసుకుంటూ వెల్లడంతో ప్రవేట్ స్థలంలో ఎలా వేస్తారని బాధితుడు వాపోయారు. ఈ విషయాని ఇప్పటికైన విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి బాధితుడు కుదుష్‌కు న్యాయం చేయాలని గురువారం మీడియా ముందు వాపోయాడు.

# మంత్రాలయం టీడీపి టికెట్ ఆకుల రాఘవేంద్రరెడ్డికే..

**:-దేశం రెండో జాబిత..తిక్కారెడ్డికి వాత..**

**:-'ఆకుల'లో పెట్టి 'రాఘవేంద్రరెడ్డి'కి ఇచ్చిన టీడీపీ అధిష్టానం.**

**:-మంత్రాలయంలో బీసీల సంబరాలు..కోసిగిలో నిరసన సెగలు..**



**కోసిగి, మార్చి 14, ప్రభాతవార్త :** మంత్రాలయం సీటు కోసం ఎవరెన్ని ప్రయాత్నాలు చేసినా తెలుగుదేశం అధిష్టానం మాత్రం ఆకుల రామిరెడ్డి కుమారుడు ఆకుల రాఘవేంద్రరెడ్డికే టికెట్‌ను ఖరారు చేసింది.. దీంతో ఇన్ని నాళ్ల మంత్రాలయం దేశం టికెట్ ఎవరికి వస్తుందోనన్న ఉత్కంఠకు తెర పడింది..తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు గురువారం రెండో విడత ప్రకటించిన జాబితాలో మంత్రాలయం నియోజకవర్గ బాధ్యులు తిక్కారెడ్డి పేరు లేకపోవడం, బీసీ వర్గానికి చెందిన మాధవరం రామిరెడ్డి కుమారుడు రాఘవేంద్రరెడ్డి పేరు ఉండడంతో మంత్రాలయంలోని బీసీ వర్గంకు చెందిన వాల్మీకులు సంబరాలు చేసుకున్నారు.. అయితే ఎంతో కాలంగా పార్టీ జెండాను మోసిన తిక్కారెడ్డికి పార్టీ టికెట్‌ను ప్రకటించక చంద్రబాబు మోసం చేసాడని తిక్కారెడ్డి వర్గీయులు అటు మంత్రాలయంలోనూ ఇటు కోసిగిలోను నిరసనలు, ఆందోళనలు చేపట్టారు..మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, కౌతాళం, పెద్దకడబూరు, మంత్రాలయంతో కలిపి నాలుగు మండలాల్లో బీసీ వర్గంకు చెందిన వాల్మీకి(బోయ) కులస్థులు అధిక సంఖ్యలో ఉన్నారు.. దీంతో ఈ నియోజకవర్గం ఎంఎల్ఎ టికెట్‌ను బీసీలకే కెటాయించాలని పలుమార్లు బీసీ వాల్మీకి నాయకులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.. అంతేకాక టిడిపి ఎంఎల్సి, కర్నూలు జిల్లా దేశం పార్టీ అధ్యక్షులైన బి.టి నాయుడు కూడా బీసీ వాల్మికి కావడంతో పాటు ఈ నియోజకవర్గంను బీసీలకే కేటాయించాలని అధిష్టానానికి సూచించినట్లు తెలుస్తోంది.. ముఖ్యంగా కర్నూలు జిల్లాలోని 7 నియోజకవర్గాలలో ఎక్కువ శాతం మంత్రాలయం నియోజకవర్గంలోనే బీసీలైన వాల్మీకుల ఓట్లు అధికంగా ఉన్నారని, ఇక్కడ బీసీలకు అదీ వాల్మీకులకు టికెట్ ఇస్తే తప్పకుండా వాల్మీకులు తెలుగుదేశం పార్టీని ఆదరిస్తారని జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నాయకులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.. అంతేకాక గతంలో దివంగత టిడిపి నేత బివి.మోహన్‌రెడ్డి కూడా ఇక్కడి వాల్మీకుల ఓట్లతోనే ప్రతిసారి గెలిచేవాడని చంద్రబాబుకు తెలిపారు.. దీంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన వాల్మీకి బోయ ఆకుల రాఘవేంద్రరెడ్డికి ఎంఎల్ఎ అభ్యర్థిగా టికెట్‌ను తె.దే.పా అధినేత చంద్రబాబునాయుడు కెటాయించినట్లు తెలుస్తోంది.. రాఘవేంద్రరెడ్డికి టీడీపీ తరుపున టికెట్ రావడంతో మంత్రాలయం, కోసిగిలోని రాఘవేంద్రరెడ్డి వర్గీయులైన వాల్మీకులు సంబరాలు చేసుకుంటూ బాణాసంచను కాల్చారు..

ఇక గతంలో రాఘవేంద్రరెడ్డి టిడిపికి చేసిన సేవలను గమనిస్తే.. మంత్రలయం మండలం మాధవరం టిడిపి సర్పంచ్‌గా 1994 నుండి 2000 సంవత్సరం వరకు కొనసాగారు.. అలాగే తన తండ్రి ఆకుల రామిరెడ్డి 1995వ సంవత్సరంలో టిడిపి నుండి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఇక 2002లో కూడా మరోసారి టిడిపి తరుపున ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఇక రాఘవేంద్ర రెడ్డి అమ్మ లక్ష్మమ్మ కూడా టిడిపి మద్దతురాలిగా మాధవరం గ్రామ సర్పంచ్‌గా 2006 నుండి 2013 వరకు టిడిపిలో సేవలను అందించారు.. రాఘవేంద్రరెడ్డి భార్య యశోదమ్మ కూడా 2007లో టిడిపి అభ్యర్థిగా జెడ్పిటి సభ్యురాలిగా ఎన్నికయ్యారు..2002 నుండి 2007 వరకు కూడా టిడిపి మద్దతుదారుగా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.. ఈ సంఘటనలను అధిష్టానం దృష్టికి రాఘవేంద్ర రెడ్డి తన బయోడేటా రూపంలో పంపడంతో టిడిపి అధినేత వీటిని సమగ్రంగా పరిగణలోకి తీసుకుని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ టికెట్‌ను రాఘవేంద్రరెడ్డికే కట్టబెట్టినట్లు తెలుస్తోంది..అయితే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మూడుసార్లు ఎంఎల్ఎగా గెలిచిన బాలనాగిరెడ్డికి వాల్మీకి సామాజిక వర్గం తరుపున గట్టి పోటీ ఇవ్వగలడా అని రాజకీయ నిపుణులు చర్చించుకుంటున్నారు..మరీ నాలుగు మండలాల టీడీపీ నాయకులను సమాయత్తం చేస్తూ సమన్వయం పాటీస్తూ ముందుకు వెళ్లేందుకు అన్ని వర్గాల నాయకులతో కలసి కట్టుగా ఉండేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది..

# వైఎస్సార్ నవాబు విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, మార్చి14, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పెట్రోల్‌బంకు కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహం మరియు బనగానపల్లె నవాబు బహదూర్ మీర్ ఫజల్ అలిఖాన్ విగ్రహాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నవాబు వంశీయులు మీర్ ఫజల్ అలిఖాన్, వైసీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి, వైసీపీ నియోజకవర్గ యువనేత కాటసాని ఓబుళరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రూ. 8కోట్లతో బనగానపల్లె పట్టణంలో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. పెట్రోల్‌బంకు కూడలి వైఎస్సార్ విగ్రహం, నవాబు విగ్రహం, ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్, బస్టాండ్ నిర్మాణం చేపట్టామన్నారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతోనే అభివృద్ధి చేయగలిగామన్నారు. మళ్లీ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదిస్తే బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, డాక్టర్ మహమ్మద్ ఉసేన్, అబ్దుల్ ఫైజ్, జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, ఎంపిపి మానసవీణ, సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, ఉమ్మడి జిల్లాల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గోపవరం గోపాల్‌రెడ్డి, వైసీపీ మైనార్టీసెల్ జిల్లా కార్యదర్శి పెద్దన్న, గుడ్‌మార్నింగ్ హోటల్ అధినేత సజ్జాద్ ఉసేన్, సంఘం హోటల్ హైదర్, గౌండా కంబగిరి, కలాం, ముక్తియార్, 6వ వార్డుమెంబర్ కుమ్మరి సురేష్, ఆటో నగర్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం



**నంద్యాల టౌన్, మార్చి 14, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో నంద్యాలలో జనసేన పార్టీ అవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. 10 వసంతాలు పూర్తిచేసుకొని 11వ వసంతంలోకి అడుగుపెడుతున్నర జనసేన పార్టీ 11వ అవిర్భావ దినోత్సవం నంద్యాల జనసేన పార్టీ సమన్వయకర్త యాదవల్లి విశ్వనాథ్, నాయకులు పిడతల సుధాకర్ అధ్వర్యంలో స్థానిక పద్మావతినగర్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన మాజీ మంత్రి, నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డి, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అవిర్భావ దినోత్సవం మరియు పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన జనసేన నాయకులకు, కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ అభిమానులు టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ విజయానికి ప్రతిఒక్కరు కష్టపడి పనిచేసి రాష్ట్రంలో టిడిపి, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో జనసేన, టిడిపి నాయకుల నందిగల్ల సందీప్, బింగుమల్ల సాయి జయంత్, పబ్బతి రవి, అమర్నాథ్, నగేష్, సురేష్, చౌదరి, శాశవలి, పాల్గొన్నారు.

## గిరిజనుల సాంప్రదాయ వస్త్రధారణలతో ప్రచారం చేస్తున్న గౌరు చరితారెడ్డి



**కర్నూలు న్యూసిటి, మార్చి 14, ప్రభాతవార్త:** ఓర్వకల్లు మండలం కొమ్మచెరువు గుడుంబాయి తాండలో తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు సూపర్ సిక్స్ శంఖారావం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి పథకాల గురించి వివరిస్తు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే సమయం వచ్చిందని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి ప్రజలను కోరారు. ఈసందర్భంగా గౌరుచరితారెడ్డి గిరిజనుల వస్త్రధారణలతో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నుండి 70 కుటుంబాలు గౌరుచరితారెడ్డి, మల్లెల రాజశేఖర్ సమక్షంలో లక్ష్మణ్‌నాయక్, సుంకన్న నాయక్, సక్రె నాయక్, మాతృ నాయక్, పుల్లన్న నాయక్, హానే నాయక్, శ్రీను నాయక్, రాజునాయక్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికి టిడిపి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈకార్య క్రమంలో నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మండల నాయకులు పాలకొలను సుధాకర్‌రెడ్డి, గుట్టపాడు సర్పంచ్ మోహన్‌రెడ్డి, గుడుంబాయి తాండ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపులో పాండురంగాపురం గ్రామంలో మెజార్టీ తీసుకురావాలి



**నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల మండలంల పాండురంగాపురం గ్రామంలో మాజీ మంత్రి, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ టిడిపి నాయకులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఆయన గ్రామ టిడిపి నాయకులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలు, శంఖారావం కిట్ల పంపిణి ఎలా జరుగుతుంది అని అడిగి తెలుసుకున్నారు. అలాగే టిడిపిలో గెలుపులో పాండురంగాపురం గ్రామంలో మెజార్టీ తీసుకురావాలని సూపర్ సిక్స్ పథకాలని ఇంటింటికి చేరే విధంగా చూసుకోవాలని, బిసి డిక్లరేషన్‌ని కూడ ప్రజలకు వివరించాలని తెలియజేశారు. ప్రతిఒక్కరు ఓటువేసే విధంగా ఓటుపై వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో పాండురంగాపురం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి వాక్కుకు జగనన్న మాటకు తిరుగులేదు

**- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె, మార్చి14, ప్రభాతవార్త:** బనగానపల్లె నడయాడిన కాలజ్ఞాన తత్వవేత్త బ్రహ్మంగారి వాక్కుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటకు తిరుగులేదని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. గురువారం ఈబీసీ నేస్తం, వంద పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బనగానపల్లెకు విచ్చేసిన సందర్భంగా స్థానిక హైస్కూల్ మైదానంలో పెద్దఎత్తున సభ నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లెలో కాలజ్ఞానం తత్వవేత్త బ్రహ్మంగారు నడియాడారని ఇప్పటికి ఆయన వాక్కుకు తిరుగులేదని అలాగే మన రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాను ఇచ్చే మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తారని ఎమ్మెల్యే అన్నారు. ఈ ఏడాది వర్షాలు తగ్గినా రైతులకు ఇబ్బంది లేకుండా గోరుకల్లు రిజర్వాయర్ నింపి రైతులను ఆదుకున్న చరిత్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. అదే విధంగా ఇక్కడ వంద పడకల ఆసుపత్రిని బనగానపల్లెలో ఫోర్‌లైన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ ఇలా అన్ని ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని ఇదంతా సీఎం సహకారం వల్లనే సాధ్యమైందని ఆయన తెలిపారు. ఆయన సహకారంతో ప్రతి పల్లెకు రోడ్లు, ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. టీడీపీ నాయకుడు బీసీ జనార్ధన్‌రెడ్డి ఇళ్లపట్టాలను అడ్డుకుని రాకుండా చేశారన్నారు. మనం మళ్లీ అధికారంలోకి రాగానే వారందరికి పట్టాలు ఇచ్చి ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. నాపరాతి గనుల్లో పనిచేస్తున్న పేదల బతులకు మారేలా మళ్లీ మన ప్రభుత్వం రాగానే గనులకు రాయల్టీ తగ్గిస్తే వారికి ఉపాధి దొరకుతుందని స్థానికంగా ఉండే నీటి సమస్యను తీర్చేలా నిధులు, పథకాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సీఎంను కోరారు. వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతవాసులకు మరింత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రమాదం జరిగినా కర్నూలు వెళ్లాల్సి వచ్చేదని కాని ఇప్పుడు ఇక్కడే ఏర్పాటు చేయడం ప్రారంభించడానికి విచ్చేయడం సంతోషంగా ఉందన్నారు.

## బీజేపీ టికెట్ విట్టా రమేష్‌కే ఇవ్వాలి - ఆర్యవైశ్యుల అభ్యర్థన



**ఆదోనిటౌన్, మార్చి14, ప్రభాతవార్త:** త్వరలో జరిగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆదోని బీజేపీ సీటును ప్రముఖ పారిశ్రామికవేత్త విట్టా రమేష్‌కే ఇవ్వాలని ఆర్యవైశ్యులు బీజేపీ అధిష్టానానికి అభ్యర్థన చేశారు. గురువారం భీమాస్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య జిల్లా సంఘం అధ్యక్షుడు మిర్యాల బద్రినాథ్, పట్టణాధ్యక్షుడు వి.టి.ప్రకాష్, ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మిర్యాల డాక్టర్ వనతి మాట్లాడారు. టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీల మధ్య పొత్తు కుదరడంతో ఆదోని సీటును బీజేపీకి కేటాయించడం జరిగిందన్నారు. అయితే బీజేపీ తరపున ఆదోని ఎమ్మెల్యే స్థానాన్ని విట్టా రమేష్‌కే ఇవ్వాలని కోరారు. విట్టట ఫ్యామిలీ, ప్రజా సంక్షేమం, అభివృద్ధికే పాటు పడుతోందన్నారు. విట్టా ఫ్యామిలీ దృష్ట్యా సీటును కేటాయించినట్లయితే తమవంతు సహాయ సహకారాలు అందించి గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పరిమళ, మెదేహాల్ శ్రీధర్, ప్రతాప్ ఈరన్నశెట్టి, వినోద్‌కుమార్, నారాయణ, పాడేగల్ సునాథ్‌కుమార్, బింగి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చే విధంగా పథకాలు అమలు

**- జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి**



**మిడుతూరు, మార్చి14, ప్రభాతవార్త:** పథకాలు అమలు పరచడమే కాదు అమలు తీరు ప్రజలు మెచ్చేవిధంగా, పది మందికి లబ్ధి చేరేవిధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నాడని జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాసాపేట గ్రామంలో జగనన్న కాలనీలో గృహాలు మంజూరైన వారికి సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాలను జెడ్పీటీసీతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు అందజేశరు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ముందు చూపుతో గృహాల రిజిస్ట్రేషన్ పత్రాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకున్నాడన్నారు. ఈ రిజిస్ట్రేషన్ పత్రాల వల్ల భవిష్యత్‌లో లబ్ధిదారులు తమ స్థలాలు క్రయ విక్రయాలకు అర్హత పొందుతాయన్నారు. కానీ అనవసరంగా, అవసరం లేకున్నా తాత్కాలికంగా సమస్యల పరిష్కారం కోసం ఈ స్థలాలను విక్రయించకుండా స్థిర స్థిలా ఉంచుకోవాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ఇలాంటి వెసులుబాటు ఉన్న పథకాలను అమలు చేయలేదని, ఇలాంటి అవకాశలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా బాట వేశాడని, మరోసారి సీఎం జగన్ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జెడ్పీటీసీ సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, ఎంపీటీసీ జయమ్మ, సర్పంచ్ సంసున్‌బి, రామ సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ఎమ్మెల్యే రేసులో మున్నా కాంగ్రెస్ అధిష్టానానికి దరఖాస్తు



**కర్నూలు, మార్చి 14, ప్రభాతవార్త :** కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు షేక్ మున్నా ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. కాగా కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం సిపిఎం పొత్తులో ఉంటుందా.. లేదా అనే విషయంపై పూర్తి స్పష్టత రావలసి ఉంది. ఈ నేపథ్యంలో కొత్తపేట మున్నా కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. 1997 నుంచి రాజకీయాల్లో ఉన్న ఆయన మైనార్టీలలో మంచి గుర్తింపు కలిగి ఉన్నారు. గత ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున పనిచేసి అప్పటి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేశారు. తాజాగా ఆయన కర్నూలు కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నారు. క్రియాశీలక రాజకీయాలలో ఉన్న మున్నా పలు ప్రజా సేవా కార్యక్రమాల్లో ఉంటున్నారు. కోవిడ్ సమయంలో కర్నూలు నగరంలో సొంత ఖర్చులతో సేవలందించి మంచి గుర్తింపు పొందారు. అంతేగాక పేద వర్గాలకు కావలసిన సహాయం అందించడంలో ఎప్పుడూ ముందుంటారు. మున్నా అందించే సేవలకు యువతలో మంచి గుర్తింపు ఉంది. ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని కర్నూలు నగరంలోని వివిధ ప్రజా సంఘాలు కోరుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి మైనార్టీలలో ఉన్న గుర్తింపును తెలియజేసేందుకు బరిలోకి దిగుతున్నారు. ముఖ్యంగా మైనార్టీలు చాలామంది కాంగ్రెస్ పక్షాన నిలబడుతున్నారనేది వాస్తవం. ఇందిరా గాంధీ సమయం నుంచి మైనార్టీలు కాంగ్రెస్ పార్టీ అభిమానులుగా ఉంటున్నారు. ఇప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల చాలామంది ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో గత ఎన్నికలలో కూడా అప్పటి కాంగ్రెస్ అభ్యర్థికి వేల సంఖ్యలో మైనారిటీ ఓట్లు వచ్చిన విషయం తెలిసిందే. ఈ దఫా కూడా కాంగ్రెస్ అభ్యర్థికి మైనార్టీలు ఓటు వేస్తారనడంలో సందేహం లేదు. కాంగ్రెస్ పార్టీ పరంగా మైనార్టీలో ఉన్న ఆసక్తికి తోడు మున్నా పట్ల మైనార్టీలలో ఉన్న అభిమానం ఓట్ల రూపంలో వస్తుందని మున్నా భావిస్తున్నారు. అయితే మున్నా అభ్యర్థిత్వంను కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేయవలసి ఉంది.

## మూడు పార్టీల అధిష్టానాలను అభ్యర్థిస్తున్నా..

**అధికార ప్రత్యర్థిని ఓడించే అభ్యర్థినే బరిలో దించండి..!**



**ఆదోని, మార్చి 14, ప్రభాతవార్త :** పొత్తులలో భాగంగా ఆదోని టికెట్‌పై మూడు పార్టీల అధిష్టానాలను అభ్యర్థిస్తున్నా అధికార ప్రత్యర్థిని ఓడించే బలమైన అభ్యర్థిని బరిలో దించాలని, ఆదోని ప్రజల కాంక్ష, ఆకాంక్షను అధిష్టానాలు నెరవేర్చండంటూ జనసేన పార్టీ భాద్యులు నాయకర్ మల్లప్ప చేతులు జోడించి వేడుకున్నారు. గురువారం జనసేన పార్టీ కార్యాలయంలో 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలతో కలిసి జనసేన జెండాను ఎగురవేశారు. ఈ మేరకు మల్లప్ప మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపించి నేటికీ 11ఏళ్లు గడిచిందని నా ప్రయాణం జనసేనలో ఏడు సంవత్సరాలు ముగిసిందన్నారు. పార్టీలో చేరినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ స్పూర్తితో పవన్ కళ్యాణ్ ఆలోచనలు, ఆవయాలతో ఆది నుండి నేటి వరకు ప్రశ్నించే గొంతుకగా ప్రజా సమస్యలే ధ్యేయంగా పోరాడుతూ ఎన్నో విమర్శలకు లోనయ్యానన్నారు. ఆస్తులు మొత్తం పోగొట్టుకున్నాము, అప్పులను మాత్రమే దక్కించుకున్నామన్నారు. అధికార పార్టీ మా జనసైనికులపై దాడులు చేసిన, దౌర్జన్యం చేసిన, బెదిరించినా అన్నిటికీ తట్టుకొని నిలబడ్డాము..కలబడ్డామన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్నాము ఆదోనిలో అధికార పార్టీకి ధీటైన సమర్థులు ఎవరంటే అది కేవలం జనసేన పార్టీనే అనే విధంగా ఆదోని ప్రజలకు ఆలోచింపచేశామని కానీ నేడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర భవిష్యత్తుపై ఆలోచించి సైకో పాలనను తరిమేయాలని అటు కేంద్రం భాజాపాతో ఇటు రాష్ట్రం తెదేపాతో పొత్తులు పెట్టుకోవడం వలన ఆదోని జనసేన సీటుపై ఒకింత సందిగ్ధత మొదలైందని మూడు ప్రధాన పార్టీల నుంచి అభ్యర్థులు ఎవరనేది సరిగ్గా ముసుగు వీడడం లేదని మా సమాధానం మాత్రం ఒకటే పవన్‌కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా అంతిమంగా ఆదోని జనసైనికులు కట్టుబడి ఉంటామన్నారు. పొత్తుల్లో భాగంగా బరిలో దించే వ్యక్తి మాత్రం బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని మూడు పార్టీల జిల్లా అధ్యక్షులకు, రాష్ట్ర అధ్యక్షులకు, అధినేతలను అభ్యర్థిస్తున్నామని తెలిపారు. ఆదోని ఫైనల్ లిస్ట్ వచ్చేంతవరకు ఆదోని అభ్యర్థిగా జనసేన పార్టీకి టికెట్ వస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా సిఎం సహాయనిధిని అందిస్తున్నాం

**-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి**



**వెల్దుర్తి, మార్చి14, ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా సిఎం సహాయనిధిని అందిస్తున్నామని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. పత్తికొండ నియోజకవర్గంలోని 22 మంది బాధితులకు సిఎం సహాయనిధి క్రింద మంజూరైన రూ. 53లక్షల 26 వేల రుపాయల చెక్కులను పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయం సమావేశ భవనంలో గురువారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శ్రీదేవి మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, నాయకులతో కలిసి వెల్దుర్తి మాజీ సర్పంచ్ ఆవులభారతి భర్త ఆవుల వెంకటేశ్వర్లుకు హైదరబాద్ కిమ్స్ వైద్యులు లివర్ మార్పిడి చేయవలసి ఉందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి స్పందించి ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం రూ. 15లక్షల రుపాయల మంజూరు(ఎల్‌ఓసి) పత్రాన్ని వారికి అందించారు. అదేవిధంగా క్రిష్ణగిరి మండలంలోని తొగర్చేడు ఎంపిపిఎస్ ఉన్నతపాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఎస్.వి.శేషారెడ్డి హైదరబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. అతని భార్య ఉపాధ్యాయురాలు క్రిష్ణవేణికి ఎమ్మెల్యే శ్రీదేవి చొరవతో సిఎం సహాయనిధి ద్వార రూ. 13లక్షల రుపాయలను మంజూరు చేయించి చెక్కును అందించారు. మిగతా 20 మంది బాధితులకు ఆమె సిఎం సహాయనిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఆరోగ్రశీ క్రింద అమలు కాని జబ్బులకు సిఎం సహాయనిధి అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ధరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే కోరారు. చెక్కులు అందుకున్న బాధిత కుటుంబసభ్యులు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, వైకాపా నాయకులు మాధవస్వామి, చక్రపాణిరెడ్డి, వెంకటనాయుడు, జిల్లా మైనారిటీ నాయకులు ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అవిర్భావ దినోత్సవం



**ఆళ్లగడ్డ, మార్చి 14, ప్రభాతవార్త:** జనసేన పార్టీ 11వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఇరిగెల హౌస్ కార్యాలయంలో ఇరిగెల సోదరుల అద్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ తాలూక ఇంచార్జీ ఇరిగెల రాంపుల్లారెడ్డి హాజరయి జెండా విష్కరించి కేక్ కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం రక్తదాన శిబిరంలో రక్తదానం చేసినవారికి పండ్లు, జ్యూస్ ఇచ్చి రక్తదాన సర్టిఫికెట్ అందజేశారు. తదుపరి కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్‌సీపీ అరాచకపాలనను అంతమొందించేందుకు టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడడం జరిగిందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలిపారన్నారు. ఈకార్యక్రమంలో జనసేన తాలూక నేతలు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, రామచంద్రరెడ్డి, లింగందిన్నె సర్పంచ్ ఇరిగెల విశ్వనాథ్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, నియోజకవర్గంలోని 6 మండలాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య ఇన్‌ఛార్జ్ మేస్త్రి మృతికి ఎమ్మెల్యే సంతాపం

**చాగలమర్రి, మార్చి14, ప్రభాతవార్త:** చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీలో ఇన్‌చార్జ్ మేస్త్రిగా విధులు నిర్వహిస్తున్న మట్ట తిమ్మయ్య(33) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్ తిమ్మయ్య నివాసం వద్దకు వెళ్లి భౌతికకాయం పై పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తిమ్మయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపిపి వీరభద్రుడు, వైసీపీ మండల అధ్యక్షులు జి.కుమార్‌రెడ్డి, ముల్లా ఖాదర్ బాషా, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఖాదర్ బాషా, మండల యువజన అధ్యక్షులు, వార్డు సభ్యులు షరీఫ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ జాబీర్, మండల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ఎంపిటిసి ఫయాజ్, వార్డుమెంబర్లు బురానుద్దీన్, షేక్షావలి తదితరులు ఉన్నారు.